సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గురువారం 18 ఏప్రిల్ 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# 20న మంత్రి విడదల రజిని నామినేషన్



- అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం
- ప్రజలు తరలివచ్చేందుకు సిద్ధం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఈ నెల 20వ తేదీన తాను నామినేషన్ వేయనున్నట్లు మంత్రి విడదల రజిని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఉదయం 9:30 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేయబోతున్నామని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా భారీ ర్యాలీగా కార్యక్రమానికి హాజరవుతారని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ చరిత్రలో సరికొత్త చరిత్రకు నాంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నామినేషన్ ప్రక్రియే కావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులంతా తరలిరావాలని కోరారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వారందరికీ కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఆయా డివిజన్ల నుంచి తరలివచ్చే ప్రజలను సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కార్పొరేటర్లదేనని చెప్పారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జులు, అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, మండల ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తాడికొండ పరిధిలో రూ.80. వేలు సీజ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీలలో తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ 80,000/- ల నగదు సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 17 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,19,14,430/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## శ్రీరాముని సేవలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల , మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పండుగ సందర్భంగా పట్టణలోని జానపాడు రోడ్డులోని ఏడు కోట్ల సెంటర్లో ఏర్పాటు చేసిన చలువ పందిరిలో శ్రీ సీతసమేత శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి,రాష్ట్ర సమాచార హక్కు మాజీ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, డా. చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న జగన్‌రెడ్డి

- మాజీ మంత్రి "కన్నా" ఆరోపణ
- అమానవీయ సంఘటనలను ప్రోత్సహిస్తున్న వైకాపా



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్**

దళిత ద్రోహులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశ్రమం ఇస్తున్నారని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. బుధవారం ఆయన విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో అనేక అంశాలను ప్రస్తావించారు. వైఎస్ఆర్‌సీపీ దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి రుజువు అయ్యిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారు. మండపేట నుంచి తోట త్రిమూర్తులు అనే వ్యక్తికి ఆశ్రయం ఇచ్చారని, ప్రస్తుతం ఆయన్ను కోర్టు దోషిగా తేల్చిందని పేర్కొన్నారు. 1996లో జరిగిన "శిరోముండనం" కేసులో విశాఖపట్నం కోర్టు వెలువరించిన తీర్పులో తోట త్రిమూర్తులకు శిక్ష విధించింది. నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. నాడు దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలకు రక్షణ లేకుండా పోయింది. జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాంద్రు శ్యామ్ కుమార్ ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగు గంటలపాటు చిత్రహింసలు పెట్టారు. దాహంవేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారు. ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధితుడ్ని అని వాపోయారు. జగన్ జమానాలో దళితులపై అణచివేత, దుశ్చర్యలకు ఇంతకు మించిన పరాకాష్ట మరొకటి ఉండదు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి. ఎన్ సీఆర్ బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 7వ స్థానంలో ఉంది. శిరోముండనాలు, హత్యలు, వేధింపులు, దమనకాండలకు పాల్పడుతున్నారు. కరోనా సమయంలో కేవలం ఒక్క మాస్కు అడిగినందుకు వైజాగ్ లో డా. సుధాకర్ ను వేధించి చంపారు. మద్యం రేట్లు పెంపుపై ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లాలో దళిత యువకుడు ఓం ప్రకాశ్ ను చంపారు. అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించినందుకు తూర్పు గోదావరిలో వరప్రసాద్ అనే యువకుడికి గుండుకొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని ప్రకాశం జిల్లా థామస్ పేటకు చెందిన కిరణ్ ను పోలీసులు కొట్టిచంపారు. చిత్తూరు జిల్లాలో మేజిస్ట్రేట్ రామకృష్ణ, అతని సోదరుడు రామచంద్రపై దాడి చేశారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు అనుచరుడు దళిత యువకుడిని అర్ధనగ్నంగా చేసి చెట్టుకు కట్టేసి చెప్పుతో కొట్టాడు.నెల్లూరు జిల్లా దగదర్తి మండలం పులపాళ్ల గ్రామంలో పెట్రోల్ బంక్ వద్ద దళిత కార్మికుడిని వైఎస్ఆర్సీ నేత మహేష్ నాయుడు చెప్పుతో కొట్టి దుర్భాషలాడారు. దళితుల భూములకు రక్షణ లేకుండా పోయిందని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 12 వేల ఎకరాల దళితుల భూములను లాక్కున్నారు. ఇలా దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్న జగన్ రెడ్డి ఘనతను అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ రిలీజ్ చేసిన 2020 హ్యూమన్ రైట్స్ ప్రాక్టీస్ ఇన్ ఇండియా కూడా గుర్తించి తన రిపోర్టులు దళితుల అట్రాసిటీలను పేర్కొంది.

# ప్రచారంలో దూసుకుపోతున్న అంబటి మురళీకృష్ణ





**పొన్నూరు మేజర్ న్యూస్**

- విద్య వైద్య, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన జగన్
- ప్రజలవద్దకే పాలన తీసుకెళ్లిన జగన్

రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 25 ,27 వార్డుల్లో బుధ వారం అంబటి మురళీకృష్ణ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలు హారతులు పూలమాలలు పూల వర్షంతో స్వాగతం పలికారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలను వారికి వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన పునరుద్ధరించేందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో వినూత్న మార్పులు తీసుకురావడం ద్వారా సుభిక్షమైన పాలనను అందించారని ఆయన పేర్కొన్నారు సచివాలయం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరకు పాలనను తీసుకొని పోయి అవినీతిని అంతం చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలో మెరుగుపరిచి ఇంగ్లీష్ విద్యను పేదలకు అందించడంతోపాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్యం అందించడంతోపాటు వైద్యం అనంతరం వారికి ఆదుకునే ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల సమయంలో తప్పుడు హామీలు ఇస్తూ గెలిచిన తర్వాత వాటిని తుంగలో తొక్కే అలవాటు నారా చంద్రబాబుకు ఉందని, చంద్రబాబు చెప్పే హామీలను నమ్మొద్దని ఆయన పేర్కొన్నారు. తెదేపా ప్రభుత్వం హయాంలో మేనిఫెస్టోలో పెట్టిన ఏ హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని తిరిగి ఎన్నికల సమయంలో అనేక అమలు కాని హామీలతో ముందుకు వచ్చిన చంద్రబాబును బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యేగా 25 సంవత్సరాలు పనిచేసిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పొన్నూరు పట్టణానికి చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి అంటూ జరిగితే ప్రస్తుతం వైఎస్ఆర్సిపి హయాంలో మాత్రమే జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మంచి జరిగితేనే ఓటు వేయండి అని చెప్పే జగన్ మోహన్ రెడ్డి ఏకైక నాయకుడు అని ఆయన పేర్కొన్నారు ఆయన పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు . తనను గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని కనివినియోగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ప్రవేశపరీక్ష వీశాట్-2024 ఫేజ్-1 ఫలితాలు విడుదల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్
- ఏప్రిల్ 24 నుంచి 30 వరకు కౌన్సిలింగ్ ప్రారంభం



విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్-2024 ఫేజ్-1 (విజ్ఞాన్ స్కాలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ఐఐటీ అలహాబాద్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. వీశాట్-2024 ఫేజ్-1 ప్రవేశ పరీక్ష ఫలితాలను బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ వీశాట్-2024 ఫేజ్-1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించామన్నారు. ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు చెప్పారు. 90 శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం, పరిశోధనల్లో సత్తా చాటుతుండటంలాంటి అరుదైన విజయాంశాల వల్లనే విద్యార్థులు, తల్లిదండ్రులకు తమ యూనివర్సిటీపై ఆదరణ మరింత పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వీశాట్%-%2024 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడియట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుంటామని పేర్కొన్నారు. వీశాట్‌లో 1 నుంచి 50 లోపు ర్యాంకులు సాధించిన వారికి 50% స్కాలర్‌షిప్, 51 నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25% స్కాలర్‌షిప్, 201 నుంచి 2000లోపు ర్యాంకులు సాధించిన వారికి 10% స్కాలర్‌షిప్‌ను నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తామని వెల్లడించారు. యూనివర్సిటీలో ప్రవేశాల కోసమై ఏప్రిల్ 24 నుంచి 30 వరకు మొదటి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇంటర్‌లో 970కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 950 నుంచి 969 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్స్, 920 నుంచి 949 మార్కులు సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామని తెలియజేశారు. జేఈఈ మెయిన్స్‌లో 95కి పైగా పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 75% స్కాలర్‌షిప్, 89 నుంచి 94.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 80 నుంచి 88.9% పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్, 70 నుంచి 79.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ఈ నెల 24 నుంచి 30వ తారీఖు నుంచి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్ సైన్స్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను ప్రారంభిస్తున్నామని తెలియజేసారు. వీశాట్ ఫేజ్-2 ప్రవేశ పరీక్షలను మే 1 నుంచి 15వ తారీఖు వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు.

**తొలి పది ర్యాంకులు వీరికే...**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్‌లో తొలి పది ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. వీశాట్-2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ https:// www. vignan.ac.in/vsatresult/ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యార్థుల సెల్‌ఫోన్లకు ర్యాంకులు వివరాలను పంపిస్తామని తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు..

1.మద్దినేని బాల మూర్తి (అన్నమయ్య జిల్లా)
2.దవ్వలూరి లోకేష్ రాజ్ (ప్రకాశం జిల్లా)
3.ఓ.శివ మణికంఠ (తూర్పు గోదావరి జిల్లా)
4.పర్వతనేని కార్తికేయ చౌదరి (తూర్పు గోదావరి జిల్లా)
5.పీ.బాల శివ సత్యనారాయణ ( కాకినాడ జిల్లా)
6.గోరంట్ల అచ్యుత కుమార్ (పల్నాడు జిల్లా)
7.వై.మణి ధీరజ్ ( ఎన్టీఆర్ జిల్లా)
8.జీ.హిమనీష్ నందన్ రెడ్డి (నంద్యాల జిల్లా)
9.కే.సత్య సాయి దుర్గ సాత్విక్ (పశ్చిమ గోదావరి జిల్లా)
10.ఐ. వినయ్ కుమార్ రెడ్డి (అనంతపురము జిల్లా)

**ప్రపంచస్థాయి వసతులు**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ తమ యూనివర్సిటీ విద్యార్థులను ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, టీసీఎస్‌లతో తమకు అంశాల వారీగా ప్రత్యేక అవగాహన ఒప్పందాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి దంపతులు



మాచర్ల మేజర్ న్యూస్: . శ్రీరామనవమి వేడుకల ను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీశైలం రోడ్‌లో ఉన్న శ్రీకోదండ రామస్వామి దేవాలయం లో బుధవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో మాచర్ల శాసనస భ్యులు, ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దంపతులు కుటుం బ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ దంపతులిరువురు పూజలో పాల్గొ న్నారు. వారితో పాటు భక్తులు పట్టణ ప్రజలు వేలాదిగా పాల్గొని కళ్యాణ వేడుకలను కనులారా చూసి తరించారు. అర్చకులు శ్రీరామ నవమి విశేషాలను చదివి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సుల తో నియోజకవర్గ ప్రజలం దరూ సుభిక్షంగా, క్షేమంగా ఉండాలని కోరారు. వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ పానకం, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మరుమాముల శ్రీనివాస శర్మ పలువురు ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి గడి యార స్తంభం సెంటర్లో మహాత్మ గాంధీ కాంప్లెక్స్ ముందు ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్య క్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంప్రదాయ పద్ధతులు లో పూజలు నిర్వహించి, ఆ తర్వాత భక్తులకు వడపప్పు ,పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, హాస్ప టల్ సూపర్డెంట్ లక్ష్మణరావు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని, అందులో భాగంగా ఈ సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా ప్రతిరోజు దాతల సహకారంతో బాటసారులకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కాశీ విశ్వనాథం, బవిరిశెట్టి సుబ్రమణ్యం,దేవరపల్లి రాఘవ, తేజ, బవిరిశెట్టి హరికృష్ణ, రెడ్డి సురేష్, నోముల రమణ, పోత్తూరి హరి మణికంఠ పాల్గొన్నారు.

**చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో....**

సత్తెనపల్లి ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో కట్టమూరి వారి వీధి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో అశేష భక్త జనులు పాల్గొన్నారు.



**అమ్మ చేయూత ఆధ్వర్యంలో....**

అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి శ్రీరాముని ఆలయం దగ్గర బుధవారం అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాత ప్రత్తిపాటి హరే కృష సహకారంతో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగి మల్లా రామ కోటేశ్వరరావు మాట్లాడు తూ... ఈ రోజు గొప్ప శుభ దినమని, ఎందుకంటే రావణ సంహారం తరువాత శ్రీరాముడు, సీత సమేతంగా అయోధ్య లో పట్టాభిషిక్తుడైన రోజని అన్నారు. ఈ శుభ సంఘటన శుద్ధ నవమినాడు జరిగిందన్నారు. సీతారాముల కల్యాణం కూడా ఈరోజునే జరిగిందన్నారు. అమ్మ చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తున్న సొసైటీ ప్రెసిడెంట్, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు పిక్కల రత్తయ్య, కాటేపల్లి కోటయ్య, సిద్దెల కోటేశ్వరరావు, పిక్కిలి శివ పాల్గొన్నారు.

**అమ్మ -నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...**

సత్తెనపల్లి పట్టణంలో శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికంగా వుంటున్న ఒంటరి మహిళ, వృద్ధురాలు సువార్తకు 25 కేజీ ల రైస్ బ్యాగ్ ఒక నెలకి సరిపడ నిత్య అవసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది. బొంత కోటేశ్వరరావు (మున్సిపల్ ఆఫీస్) రైస్ బియ్యం అందజేయగా, శివాపురం రామారావు( శ్రీ వెంకటేశ్వర రైతు సేవ కేంద్రం )నిత్య అవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు.. ఎం.వి.రాఘ వేంద్రరావు(రాఘవ) శివాపురం కార్తీక్, బొంత శ్రీనివాసరావు, మోతుకూరి సాంబశివరావు, వనమా వెంకట శివ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి తిరునాళ్ల ఏర్పాట్ల పై సమీక్ష



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వ హించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ మాచర్ల రిటర్నింగ్ అధికారి శ్యామ్ ప్రసాద్ అ ది కా ర ు ల న ు ఆదేశించారు. మంగళవా రం తన కార్యాలయంలో పలు శాఖల అధికారు లతో బ్రహ్మోత్స వాలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్స వాలలో ముఖ్య ఘట్టమైన రధోత్సవం రోజున అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీని నియంత్రిస్తూ, సెక్యూరిటీ, క్యూలైన్లు కోరకు బ్యారికేడింగ్లను పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆలయ ప్రాంతంలో లిక్కర్ అమ్మ కాలు జరగకుండా సెట్ అధికారులు పర్యవేక్షణ గావించాలన్నారు. రథం వెళ్ళే ప్రాంతంలో విద్యుత్ వైర్లు తొలగింపు, లైటింగ్ లపై విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. శానిటేషన్, రథం తిరిగే బజార్లో రహదారి మరమ్మతులను మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ గావించాలన్నా రు. ఆర్ అండ్ బి వారు రథానికి ఫిటినెస్ చూడాలన్నారు. రథం రిపేరు పనులను కెసిపి సంస్థ వారు చూస్తారని వివరించారు. ఐడి కార్డ్స్ జారీ ప్రక్రియను రెవిన్యూ వారు చూస్తారని తెలిపారు. ప్రసాదాలను, మంచినీరు , మజ్జిగ తదితర పంపిణి చేసే దాతలకు సహకారాన్ని అందించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కట్టకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# మే 11న జాతీయ లోక్ అదాలత్

మాచర్ల మేజర్ న్యూస్: మే 11తేదీన మాచర్ల మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ జరగనున్నట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శారద తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాజీ పడదగిన సివిల్, క్రిమినల్,బ్యాంకు, ఫ్రీ లిటికేషన్, భరణం, గృహహింస వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు.రాజీకి ముందుకొచ్చిన కక్షిదారులు ముందుగానే కేసు వివరాలను సమీప పోలీస్ స్టేషన్ లేదా మండల న్యాయ సేవా కమిటీ సభ్యులకు తెలియపరచాల్సి ఉందన్నారు.లోక్ అదాలత్ వేదికపై మరిన్ని కేసులు పరిష్కారం అయ్యేలా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలని,ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జడ్జి ఎన్ శారద కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న దూళిపాళ్ల



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి. ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణం లోని20,21 వ వార్డుల్లో బుధవారం పర్యటించారు. ఆయనకు ఘనస్వాగతాలతో కంపెనీ అడుగడుగునా జన ప్రభంజనాన్ని తలపించింది. దూళిపాల నరేంద్ర గెలవాలి బ్రతుకుల్లో మార్పు రావాలి అంటూ నరేంద్ర వెనుక నడిచారు. సంకీర్ణ కోటముతోనే నియోజక వర్గ అభివృద్ధి జరుగుతుందని భావన ప్రజల బలంగా నాటుపోయింది. ఈ ప్రచారంలో ప్రతి ఒక్కరిని పలకరించి వారి సమస్యలను వింటూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల పడుతున్న ఇబ్బందులను తొలగించి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తమకూటమి అభ్యర్థులు గెలుపు ఖాయమని , రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టబోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీలో 12 కుటుంబాలు చేరిక



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని 2వ వార్డు మరియు సుద్దగుంతల కాలనీకి చెందిన 12 కుటుంబాల వారు టిడిపి పార్టీనీ వీడి బుధవారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన మెచ్చి పార్టీలో చేరికలు జరుగుతున్నట్లు వివరించారు. అందరం కలిసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రాజధాని అమరావతి నమూనా గ్యాలరీ ధ్వంసం



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి నమూనా గ్యాలరీని దుండగులు ధ్వంసం చేశారు.ప్రధాని మోదీ ఉద్ధండరాయునిపాలెంలో రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రదేశంలోఅమరావతి ముఖచిత్రం,చారిత్రక ఘట్టాలు, మ్యాప్ లు, కట్టడాలకు సంబంధించిన నమూనాలు, విశేషాలతో ఏర్పాటు చేసిన గ్యాలరీని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని బుధవారం ఈ ప్రాంత రైతాంగంతో పూర్వం కు వెళ్ళినప్పుడు గుర్తించారు.ఈ చర్యను గుంటూరు పార్లమెంట్ నియోజక వర్గ టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్,అమరావతి దళిత జెఎసి,టిడిపి నాయకులు పులి చిన్నా తీవ్రంగాఖండించారు.

# రాజధాని అభివృద్ధి ప్రణాళిక ను ధ్వంసం చేయటం పిరికిపంద చర్య



తుళ్లూరు. మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి అభివృద్ధి ప్రణాళిక ను వైసిపి ప్రభుత్వం ధ్వంసం చేసిందని గుంటూరు పార్లమెంట్ నియోజక వర్గ టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం ఆయన రాజధాని అమరావతిలో పర్యటించారు. ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని నరేంద్ర మోదీ రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల భవనాలు,బి ఆర్ అంబేద్కర్ స్మృతి వనం తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో ఇన్ సైడ్ ట్రేడింగ్ జరిగిందని జగన్మోహన్ రెడ్డి పచ్చి అబద్ధాలు వల్ల పోశారని అన్నారు .అనేక రకాల ఆరోపణలు చేసిన ఒక్కటి కూడా ఐదేళ్లలో నిరూపిం చలేక పోయారన్నారు. 125కేంద్రప్రభుత్వసంస్థలు, కంపెనీలు ఇక్కడ వస్తే వాటిని అడ్డుకున్నారని అన్నా రు. 10 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు లేకుండా చేశా రని, రాజధానిలో ఐదు వేల టిడ్కో గృహాలు వృథాగా వదిలేశారనివిమ ర్శించారు. రాజధాని అభివృద్ధికి గత ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను జగన్ ధ్వంసం చేశారని, ఆర్ 5 జోన్ పేరిట అభివృద్ధి కారిడార్ ప్రాంతాన్ని విధ్వంసం చేశారని చెప్పారు. ఇతర ప్రాంతాల ప్రజలకు ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారని అన్నారు. రాజధానిలో ఒకే వర్గం వారికి భూములు ఉన్నా యని తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. రాజధానిలో బహుళ అంతస్తుల భవనాలు వృథాగా వదిలేశారని,పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా వదిలేశారని చెప్పారు.నిర్మాణాలు జరుగుతుంటే లక్ష మందికి పని దొరికేదన్నారు. 'అంబేద్కర్ స్మృతి వనం కోసం ఉద్దేశించిన ప్రాంతాన్ని సర్వ నాశనం చేశారు..దీన్ని కూడా రాజకీయం చేసి వేరే చోట అంబేద్కర్ విగ్రహం పెట్టారని' మండిపడ్డారు.రాజధానిలో జరిగిన విధ్వంసం చూస్తుంటే చాలా ఆవేదనకలుగుతుందని, రాజధానికి ఖర్చు చేసిన పది వేల కోట్ల రూపాయలు వృధా అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అమరావతిలో హృదయ విదారకమైన పరిస్థితి కన్పిస్తోందని,ఒక ఉన్మాది అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో అమరావతి ప్రత్యక్ష ఉదాహరణన గా సూచించారు కార్యక్రమంలో టిడిపి నాయకులు ధ నేకుల సుబ్బారావు, పులి చిన్నా,రైతు జెఎసి నాయకులు పువ్వాడ సుధాకర రావు,నూతలపాటి రామారావు,చిలకా బసవయ్య,బి జెపి, జనసేన నాయకులు యర్రగోపు నాగరాజు,స రిపూడి సాంబశివరావు అమరావతి రైతు మహిళలు రైతులు జేఏసీ ప్రతినిధులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలో చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్వరలోనే రాష్ట్రంలో రాక్షస సంహారం, శ్రీరామరాజ్యం : హరీష్



వినుకొండ మేజర్ న్యూస్: త్వరలో రాష్ట్రంలో రాక్షస సంహారం, జరిగి శ్రీరామరాజ్యం సాకారం కాబోతున్నాయ న్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు కుమారుడు హరీష్ అన్నారు. అందుకోసం మే 13న జరగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బుధవారం వినుకొండలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో సతీసమేతంగా హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ దంపతులు పట్టణంలోని విష్ణుకుండి నగర్, మెయిన్ బజార్ బోస్ బొమ్మ సెంటర్‌తో పాటు పలు చోట్ల, ఆలయాల్లో ఏర్పాటు చేసిన ముత్యాలపందిళ్లను సందర్శించారు. రాములోరి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి వేదాశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీరామనవమి వేడుకల నిర్వాహకులు వారిద్దరిని శాలువాతో సత్కరించారు. తర్వాత మాట్లాడిన హరీష్ చంద్రబాబు సారథ్యంలో రాబోయే రామరాజ్యం కోసం ప్రజల ందరితో పాటు తానూ ఎదుచూస్తున్నా నన్నారు. అరాచకానికి- అభివృద్ధికి మధ్య జరగనున్న ప్రస్తుత ఎన్నికల్లో వినుకొండ ఎమ్మెల్యేగా తన తండ్రి జీవీని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలును మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగానే హరీష్ దంపతులు వినుకొండ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే బొల్లా అవినీతి కి పేదలు బలి: జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: నియోజవర్గంలో ఎమ్మెల్యే బొల్లా అవినీతి దాహానికి ఎంతోమంద బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి విను కొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు. అక్రమాలు, భూకబ్జాలు, బీటాక్స్ వసూళ్ల మీద పెట్టిన శ్రద్ధ బొల్లా పేదల సంక్షేమం, అభివృద్ధిపై పెట్టలేదని నిప్పులు చెరిగారు జీవీ. వినుకొండ మండలం నడిగడ్డలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మరియు జానసేనా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 3పార్టీల నాయకులతో కలిసి గడప గడపకు తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మొదట మాట్లాడిన జీవీ వినుకొండలో తాను వేలమందికి ఇళ్లు, 28వేలమంది స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ వినుకొండలో భాగంగా మరుగుదొడ్లు ఇస్తే బొల్లా ఒక్కరికైనా ఇచ్చారా అని ప్రశ్నంచారు. బొల్లా ఎక్కడైనా ఒక్క మరుగుదొడ్డి, ఇల్లు ఇచ్చి ఉంటే చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు జీవీ. చివరకు ఎస్సీ, ఎస్టీలకు రాయితీలు రుణం గానీ, గేదెల, గొర్రెల రుణం గానీ ఇప్పించారా నిలదీశారు. ఎంతసేపటికీ ప్రతినెల వేల టన్నుల రేషన్ బియ్యం నల్లబజారుకు తరలించడం, గుండ్లకమ్మ వాగు నుంచి వందల ట్రాక్టర్లతో ఇసుక అమ్ముకోవడం తప్ప బొల్లా చేసిందేంటని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపుల మీద క్వార్టర్‌బాటిల్ మీద రూ. 50 బీ టాక్స్ వేసి నీచుడు బొల్లా అని నిప్పులు చెరిగారు. పేదలకు ఇవ్వాల్సిన భూమిని కూడా బొల్లా చెరబట్టాడని ధ్వజమెత్తారు జీవీ. నడిగడ్డలో బొల్లా ఒక్క సిమెంట్ రోడ్ గానీ, ఒక్క సైడ్ కాల్వ గానీ వేశాడా అని ప్రశ్నించారు. నడిగడ్డ నుంచి కొత్తపాలెం రోడ్డు గుంతలైన పూడ్చించలేదని వాపోయారు. నమ్మి గెలిపించిన వారి నెత్తిన చేయి పెట్టడమే బొల్లా ప్రత్యేకత అని ఎద్దేవా చేశారు. కనీసం మంచినీళ్లు ఇవ్వ డం చేతగానీ అసమర్థుడు బొల్లా అన్న జీవీ గెలిచి వెంటనే ఇంటింటికీ మంచినీరిచ్చి అందరి రుణం తీర్చుకుంటానన్నారు. ఊరూరు, ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా మంచినీరు అందిస్తామని వాగ్దానం చేశారు. అందుగుల కొత్తపాలెనికి తారు రోడ్డు, నడిగడ్డ కుప్రభుత్వం తరఫున కళ్యాణమండ పం, అవసరమైన చోట్ల సీసీ రోడ్లు, డ్రైన్లు ఇస్తామ న్నారు. ఇళ్లు లేని పేదలకు బొల్లా లా శ్మశానాల పక్కన కాక ఎన్టీఆర్ పేరిట ఒక కాలనీ ఏర్పాటు చేసి ప్రతిఒక్కరు 2సెంట్లు, ప్రభుత్వం తరఫున ఇంటి నిర్మాణానికి సాయం అందిస్తామన్నారు జీవీ. శ్మశానవాటికను అభివృద్ధి చేస్తామని, స్థానికులంతా కోరుతున్న జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నం చేస్తామని హామీనిచ్చారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు గుడి, బడి, కొండ, కొండ కింద చుట్టూ ఉన్న భూములన్నీ కబ్జాసురుడు బొల్లావే అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బొల్లా నడిపించే లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా పోవాలంటే అతడిని ఓడించి తీరాలన్నారు. అతడి అహంకారాన్ని దించడానికి మే13 ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తు మీద ఓటేసి జీవీని గెలిపించాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఇంట్లో ఓట్లన్నీ ఓట్లు సైకిల్ గుర్తుపైనే వేసి జీవీని గెలిపించుకోవడం ద్వారా ఆత్మగౌరవాన్నీ కాపాడుకుందామని పిలుపునిచ్చారు. యువకుడు, ఉన్నతవిద్యావంతుడు, ఉత్సాహవంతుడైన లావుకి ఓటేస్తే కేంద్రం అన్ని పథకాలు తీసుకుని వస్తారన్నారు. జీవీ వ్యక్తిగతంగా శివశక్తి ఫౌండేష న్ ద్వారా కూడా అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు మక్కెన. అనంతరం జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు సమక్షంలో నడిగడ్డ వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. వైసీపీ 30 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వాందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు మక్కెన. కొణిజేటి నాగ శ్రీను రాయల్, టిడిపి నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డిని గెలిపించుకు తీరుతాం



మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డిని గెలిపించుకుర్తి తీరుతామని28,29 వార్డుల ప్రజలు పేర్కొన్నారు. మాచర్ల పట్టణంలోని 28,29వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలకంటి బ్రహ్మారెడ్డి వెంట మేము సైతం నడుస్తామంటూ సుమారు 30 కుటుంబాలకు చెందిన వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే పి ఆర్ కె ను నాలుగు మార్లు తాము గెలిపించుకున్నప్పటికీ మా వార్డులో అభివృద్ధి చేసింది శూన్యమని పలువురు వాపోయారు త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని గతంలో పలుమార్లు హామీ ఇచ్చినప్పటికీ సమస్య సమస్యగానే మిగిలిపోయిందని బ్రహ్మారెడ్డి ఎదుట పలువురు వాపోయారు. పటాన్ బద్రు, ముస్లిం సంఘ నాయకులు సయ్యద్ జాన్ కుమారులతో పాటు పలువురు బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మారెడ్డిని గెలిపించుకొని మా వార్డులను అభివృద్ధి చేసుకుంటామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి,బాబు ఖాన్, నక్షత్రపు ప్రసాద్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీ సీతారామ కళ్యాణ మహొత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెంటచింతల మండలంలోని ఆంజనేయ స్వామి మాన్యం, రాములవారి గుడిలో, రెంటాల ఆటో స్టాండ్ సెంటర్లో, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్రశాలలో పాల్వాయి జంక్షన్, పాల్వాయి గ్రామాలలో ఆలయాల వద్ద ప్రత్యేక చలువపందిళ్ళను వేసి వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు ఆలయాల వద్ద ప్రత్యేకంగా శ్రీరాముని విగ్రహాలను ఏర్పాటు చేసి అర్చకులు వేదమంత్రాల నడుమ శ్రీ సీతారామ కళ్యాణాన్ని జరిపారు. గ్రామాల్లోని మహిళలు భక్తులు విశేషంగా ఆలయాలు వద్దకు చేరుకుని సీతారాముల కల్యాణం కి తలంబ్రాలు తయారు చేశారు, అనంతరం స్వామివారి కల్యాణం కనుల పండగ గా నిర్వహించారు, భక్తులకు పులిహార పానకాల పంపిణీ చేయగా కొన్ని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నవమి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా ఏటుకూరు గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో బుధవారం గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నిశ్శంకరరావు అమర్ నాథ్ ఆధ్వర్వయంలో అన్నదాన కార్యక్రమానికి నిర్వహించారు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డా. మాకినేని పెదరత్తయ్య, ప్రత్తిపాడు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు గుంటూరు రూరల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు నల్లక స్వామి ఆళ్ళ శ్రీను, కుర్రా శ్రీహరి, బుల్లా నాగస్వామి, చక్రవర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాదిపాడు లో పట్టుకున్న తెలంగాణ మద్యం విలువ అక్షరాల నాలుగు లక్షల 50 వేలు



పెదకూరపాడు మేజర్ న్యూస్:పల్నాడు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని మాదిపాడు గ్రామ శివారులో జగనన్న కాలనీలో బుధవారం ఉదయం క్రోసూరు సెబ్ అధికారులు దాడులు నిర్వహించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 72 కేసులు మద్యం పట్టుకోవడం జరిగింది. ఈ దాడుల్లో భాగంగా అక్షరాల 3456 బాటిల్స్ పట్టుకోగ వాటి విలువ సుమారు 4 లక్షల 50 వేలుఉం టుందని అధికారులు పేర్కొన్నారు. ఈ మద్యానికి సంబంధించి మాదిపాడు గ్రామానికి చెందిన యస్కె అబ్దుల్ సత్తార్, తండ్రి మొలాలి అను వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు. అలానే మరో వ్యక్తి సద్దాం హుస్సేన్ అక్రమ మద్యం విషయం లో ఉన్నట్లు అధికారులు భావిస్తున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా యస్పి మరియు అడ్షినల్ యస్పి ఆదేశాల మేరకు నర్సరావుపేట యస్ ఈ బి అధికారి సూపర్నెంట్ యస్ కే ఖాజా మొహిద్దీన్ వారి సిబ్బంది మరియు క్రోసూరు సెబ్ అధికారి అశోక్ కుమార్ సిబ్బంది బాబా వలి, జోగేష్ రావు వెంకటేశ్వర్లు నాగ రాజు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

## విశ్వ సాయి విద్యార్థులకు ఘన సన్మానం



వినుకొండ మేజర్ న్యూస్: టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అధ్యాపకులను సన్మానించిన విశ్వ సాయి జూనియర్ కళాశాల యాజమాన్యం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ టౌన్ సిఐ యస్ సాంబశివరావు బిఈడి కళాశాల డైరెక్టర్ గాలి శ్రీనివాసరావు విశ్రాంత అధ్యాపకులు భాగవతుల రవికుమార్ , లక్ష్మయ్య ఐ.ఎ.ఎస్ అకాడమీ డైరెక్టర్ పారా లక్ష్మయ్య అతిథులు పాల్గొన్నారు .కార్యక్రమంలో టౌన్ ఫస్ట్ సాధించిన బైపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని దోసపాటి సాత్విక 982/1000, యమ్.పీ.సీ కాలేజీ ఫస్ట్ సాధించిన విద్యార్థి వి.సీతారామ శర్మ 971/1000, యమ్.ఈ.సీ టౌన్ ఫస్ట్ యమ్. ప్రవల్లిక 940/1000 యమ్.పీ.సి. ఫస్ట్ ఇయర్ కళాశాల ఫస్ట్ మరియు స్టేట్ 5%ష్ట్ర% ర్యాంకు సాధించిన వి.యమునశ్రీ 462/470 స్టేట్ 6%ష్ట్ర% ర్యాంకు సాధించిన డి.వైష్ణవీ 461/470 మరియు ఫస్ట్ ఇయర్ లో 450 పైన మార్కులు మరియు సెకండ్ ఇయర్ లో 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మార్కులు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులను సన్మానించటం జరిగింది. కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే సాధ్యం: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల



పెదకూరపాడు మేజర్ న్యూస్: వైకాపా ఐదేళ్ల పాలనలో పెదకూరపాడు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందని ఆ పార్టీలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరడమే ఇందుకు నిదర్శనమని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ అన్నారు. బుధవారం 75 తాళ్లూరు గ్రామానికి చెందిన కుంబా తిరుపతిరావు, గంట వెంకటరావు, కుంబా ఉదయకిరణ్, షేక్ నాగుల్ మీరా లు గ్రామ నాయకులు జంగాల ప్రసాద్, రావులపాటి అనిల్, బూత్ కన్వీనర్ గోపి ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్ వారిని పార్టీలోకి ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు, సూది రెడ్డి నరసింహారావు, బాలినేని బాబు, నాదెండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో యువనేత నారా లోకేష్



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి ఎపిఎస్ పి 6వ బెటాలియన్ లో కొలువై ఉన్న రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలకు యువనేత నారా లోకేష్ హాజరయ్యారు. తొలుత శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న యువనేత లోకేష్... అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కష్టాలు వచ్చినప్పుడు మనం ఎలా ఉండాలో రాములవారు చూపించారు. ఆ మహనీయుని వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే ఎలాంటి కష్టాల నుండైనా బయటపడవచ్చని అన్నారు. రాష్ట్రంలో రామరాజ్య స్థాపన జరిగిన ప్రజలంతా సుఖశాంతులతో వర్థిల్లాలని లోకేష్ ఆకాంక్షించారు. ఆదర్శ పురుషుడు శ్రీరాముడి జీవితం నేటితరానికి ఆదర్శం కావాలని లోకేష్ పేర్కొన్నారు. ఆయనతోపాటు మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దం జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఇంకా పలువురు నేతలు పాల్గొన్నారు.

## నేడు నారా లోకేష్ నామినేషన్



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరి నియోజ కవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నామి నేషన్ వేయనున్నారు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థిగా నారా లోకేష్ పోటీ చేయ నున్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు పాత మంగళగిరి సీతారామ స్వామి వారి కోవెల వద్ద నుంచి భారీగా ర్యాలీగా బయలుదేరి మంగళగిరి పురవీధుల్లో ఊరేగింపుగా బయలుదేరి మంగళగిరి మున్సిపల్ ఆఫీసులో నామినేషన్ దాఖలు చేయనున్నారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు సానుభూతి పరులు నామినేషన్ కార్యక్రమానికి విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి నియోజకవర్గ నాయకులు పిలుపు నిచ్చారు. నారా లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఈ నామినేషన్ కార్యక్రమానికి భారీగా కూటమి నేతలు కార్యకర్తలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## తెలుగుదేశం గూటికి చేరిన మాజీ యార్డ్ చైర్మన్ ముత్తయ్య

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గ్రామాల నుండి వైసీపీ పార్టీ పార్టీకి చెందిన పలు వురు తెలుగుదేశం పార్టీ లోకి చేరే నాయకులు సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. నిన్న మొన్నటి వరకు వైసిపికి డోకా లేదని దంకాల పోతున్న వైసీపీ శ్రేణులకు దుగ్గిరాల మాజీ యార్డ్ చైర్మన్ చేరికతో వైసిపి పార్టీ నాయకులు కంగు తింటు న్నారు .మండల పరిధిలోని దళిత సామాజిక వర్గం నుండి క్రియాశీలక పాత్ర పోషించిన కొండూరు ముత్తయ్య తన అనుచరులతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో బుధవా రం సాయంత్రం టిడిపి కండువా కప్పుకున్నారు. దుగ్గిరాల మండలం శృంగారపురం గ్రామానికి చెందిన కొండూరు ముత్తయ్య గతంలో దుగ్గిరాల మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా విధులు నిర్వహిం చిన విషయం పాఠకులకు. విధితమే. కాగా కే ..సుధారాణి శృంగారపురం గ్రామ సర్పంచిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని శృంగారపురం గ్రామసర్పంచ్ సుధా రాణి భర్త దుగ్గిరాల మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ కే ముత్తయ్య తన అనుచరులతో తెలుగు దేశం పార్టీలో చేరడంతో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగల నున్నట్లు వైసిపి పార్టీ నాయకులు కార్యక ర్తలు అభిమానులు నోట వెంట. వినవస్తుంది.

## శ్రీ సీతారామ నామ క్షేత్రంలో రాములోరి కళ్యాణం



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి భార్గవ పేట శ్రీ సీతారామ నామ క్షేత్రంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. 15 మంది దంపతులు కళ్యాణంలో కూర్చొని భక్తి శ్రద్ధలతో కళ్యాణం జరిపి, స్వామివారికి తలంబ్రాలు పోశారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామనామ క్షేత్రం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లి శ్రీరామమూర్తి, గోలి తులసీనాద్ ప్రసాద్, ప్రతినిధులు మండ్రు కాంతారావు సిద్ధాంతి, జంజనం వెంకటేశ్వరరావు, వెనిగళ్ళ ప్రసాద్, జొన్నాదుల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతా రామమయం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం శ్రీరామ శోభాయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా ఆలకరించిన వాహనంపై సీతారామలక్ష్మణుల సమేత ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులను నెలకొల్పారు. ఈ రథోత్సవాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బొప్పుడి కృష్ణమోహన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ పార్థసారథి, మంత్రి విడదల రజిని, యం.ఎల్.ఏ. మద్దాళి గిరి, టి.డి.పి. పశ్చిమ యం.ఎల్.ఏ. అభ్యర్థి గల్లా మాధవి, బి.జె.పి. నాయకులు వల్లూరు జయప్రకాశ్ నారాయణ, జనసేన నాయకులు నేరెళ్ల సురేష్, పారిశ్రామిక వేత్త తులసీ ధర్మచరణ్ తదితరులు పాల్గొన్నారు. శోభాయాత్ర బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం నుండి బయలుదేరి నగరంలో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది. వేల సంఖ్యలో భక్తులు ద్విచక్రవాహనాలపై కాసాయ పతాకాలను ధరించి జై శ్రీరామ్ నినాదంతో శోభాయాత్ర సాగింది. మల్లారెడ్డి నగర్ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద శోభాయాత్ర ముగిసింది. శ్రీ శోభాయాత్రలో దారిపొడవున భక్తులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.

## వాడవాడలా శ్రీరామనవమి ఉత్సవాలు



తాడికొండ, మేజర్ న్యూస్ : బుధవారం తాడికొండ గ్రామంలో వేంచేసియున్న రామాలయం నందు శ్రీరామనవమి పండుగను పురష్కరించుకొని శ్రీ సీతారాముల వారి కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేకతోటి దయాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కరుణా కటాక్షాలతో రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపి ప్రభుత్వం గెలుస్తుందని ఆయన అన్నారు. అనంతరం వేద పండితులు మేకతోటి దయాసాగర్ హారతులు ఇచ్చి, అక్షింతలు వేసి ఆశీర్వచనములు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం గ్రామ నాయకులు, కార్యకర్తలు దయాసాగర్ ని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ మండల వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు, సర్పంచ్, వైస్-సర్పంచ్, ఎం.పి.టి.సి. సభ్యులు, చైర్మన్లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన గుడిపాడు ముస్లిం సోదరులు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గం వైఎస్సార్సీపీకి ముస్లిం మైనారిటీల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. క్రోసూరు మండలం గుడిపాడుకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో టీడీపీ గుడిపాడు గ్రామ పార్టీ కన్వీనర్ షేక్ హసన్ బుడే, షేక్ షఫీ, షేక్ ఖాశిం వలీ, కల్లూ భాషా, షేక్ జానీ భాషా, షేక్ మస్తాన్ వలి, షేక్ యూసుఫ్, షేక్ పెద్ద సైదా, షేక్ చిన్న సైదా, బండి వెంకట్రావు, షేక్ మాహబూబ్ సుభాని, బి. బాజి, షేక్ మహమ్మద్ ఖాశిం తదితరులున్నారు.

## రాజకీయ పార్టీలు కరపత్రాల ప్రింటర్స్ వివరాలు ఇవ్వాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ప్రచారం కోసం ప్రచురించే కరపత్రాలు, పోస్టర్స్ పై తప్పనిసరిగా ప్రింటర్, పబ్లిషర్ ల వివరాలు చిరునామాతో సహా ప్రింట్ చేయాలని నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ (95) రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్, రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, 2024 సాదారణ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ప్రచార కరపత్రాలు, పోస్టర్స్ ల్లో కేంద్ర ఎన్నికల సంఘం %ప్రా% చట్టం, 1951లోని సెక్షన్ 127%ూ% ప్రకారం మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు తప్పనిసరిగా ప్రింటర్, పబ్లిషర్స్ చిరునామా, పేరు స్పష్టంగా ప్రింట్ చేయించాలన్నారు. కరపత్రాలు, పోస్టర్స్ లో వివరాలు ప్రింట్ చేయడం ద్వారా వాటిలోని అంశాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు లేకున్నా లేదా ప్రచారానికి, ప్రింటింగ్ ఖర్చులకు భాధ్యులను గుర్తించడం తేలికవుతుందని పేర్కొన్నారు. కనుక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రింటర్, పబ్లిషర్స్ వివరాలు కూడా పోస్టర్స్, కరపత్రాల పై ముద్రించి సహకరించాలని కోరారు.

# వైభవంగా రాములోరి కల్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు వైష్ణవ ఆలయాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో బుధవారం సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఆలయాలలో మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు అర్చనలు అలంకరణ జరిగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామి దర్శనానికి బారులు తీరారు. స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలంలో స్వామి కళ్యాణం జరిగిన అభిజిత్ లగ్నంలోనే వేదపండితుల ఆధ్వర్యంలో దంపతులచే సీతారాముల ఉత్సవమూర్తులకు కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి పట్టాభిషేక మహోత్సవం కళ్యాణమూర్తుల నగరోత్సవం జరిగింది. పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. నగరంలోని బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, మారుతీనగర్ మారుతీదేవాలయం, విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిదానం, లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక కేంద్రంలో, సంపత్ నగర్ రామ నామ క్షేత్రంలో, కొరిటెపాడు కోదండ రామాలయంలో, డియస్ నగర్ కోదండరామాలయం, ఆర్. అగ్రహారం వెంకటేశ్వరస్వామి దేవాలయం తదితర ఆలయాలలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

# వేసవి ఎండలు తస్మాత్ జాగ్రత్త : డాక్టర్ రావూరి మోనిక



గుంటూరు, మేజర్ న్యూస్ : వేసవి ఎండలకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జి.జి. హెచ్ లోని ఆయుష విభాగం, యునాని వైద్యాధికారిణి డాక్టర్ రావూరి మోనిక అన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవిలో వచ్చే వ్యాధులు, లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె మీడియాకు వివరించారు. వేసవిలో సాధారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ వ్యాధులు వస్తాయని, సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతకం అవుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారిలో నీటి శాతం తగ్గి, శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుందన్నారు. దీంతో గుండె, రక్తనాళాలు, కిడ్నీలు దెబ్బ తింటాయన్నారు. శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లడంతో మనిషి నిరసించి జ్వరము, వాంతులు, విరోచనాలు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడలోకి తీసుకువెళ్లాలన్నారు. బట్టలు వదులు చేసి చల్లటి నీటితో శరీరాన్ని తుడిచి శరీర ఉష్ణోగ్రతలు తగ్గేలా చేయాలని, సమస్య తీవ్రతను బట్టి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. గర్భిణీ మహిళలు, పిల్లలు, వృద్దులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు ఎండకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని నీరసంగా ఉంటే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలన్నారు. ఇంటిలోనే కాచి చల్లార్చిన లీటర్ నీటిలో అర స్పూన్ సాల్ట్, ఆరు స్పూన్ల షుగర్ వేసి ఓఆర్ఎస్ ను తయారు చేసుకొని నీరసంగా ఉన్నప్పుడు తీసుకోవచ్చన్నారు. వేపుడు పదార్థాలు టీ, కాఫీ, జంక్ ఫుడ్స్, ఆల్కహాల్ తగ్గించాలన్నారు. పిల్లలకు మెత్తని నూలు దుస్తులు వేసి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇవ్వాలన్నారు. పుచ్చకాయ, కొబ్బరి బొండం, తాటి ముంజలు, కీర దోస వంటివి నీటి శాతం పెంచి అధిక లవణాలను శరీరానికి అందిస్తాయన్నారు. ఎండలోకి వెళ్ళేటప్పుడు తలకు టోపీలు ధరించి, నల్ల దుస్తులకు దూరంగా ఉండాలన్నారు. యూపీహెచ్సీలో ఓఆర్ఎస్ డ్రింక్ కార్నర్ ను ఏర్పాటు చేయడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని యూపీహెచ్సీలలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మోనిక విజ్ఞప్తి చేశారు.

# మంత్రి విడుదల ఈ నెల 20న నామినేషన్‌లిదాఖిలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఈ నెల 20వ తేదీన తాను నామినేషన్ వేయనున్నట్లు మంత్రి విడదల రజిని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఉదయం 9:30 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేయబోతున్నామని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా భారీ ర్యాలీగా కార్యక్రమానికి హాజరవుతారని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ చరిత్రలో సరికొత్త చరిత్రకు నాంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నామినేషన్ ప్రక్రియే కావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులంతా తరలిరావాలని కోరారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వారందరికీ కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఆయా డివిజన్ల నుంచి తరలివచ్చే ప్రజలను సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కార్పొరేటర్లేదనని చెప్పారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జులు, అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, మండల ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ లా నీచ రాజకీయాలు చేయడం మాకు చేతకాదు



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి నెం. 1గా తీర్చిదిద్దడానికి అందరూ కలిసి రావాలన్న యువనేత నారా లోకేష్ పిలుపునకు భారీఎత్తున స్పందన లభిస్తోంది. ఉండవల్లి లోని నివాసంలో యువనేత లోకేష్ సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన 220 మంది టిడిపిలో చేరారు. వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దుగ్గిరాల మాజీ ఎఎంసి చైర్మన్ కొండూరి ముత్తయ్య, ఆయన సతీమణి, శృంగారపురం సర్పంచ్ కొండూరు సంధ్యారాణి ఆధ్వర్యంలో 50 మంది, మంగళగిరి 27 వవార్డుకు చెందిన ఎస్ కె నాగూర్ వలి, ఎస్ కె హకీం ఆధ్వర్యంలో 50 మంది మైనారిటీ సోదరులు, మాదిగాని గురు నాథం ఆధ్వర్యంలో 100మంది నేతలు, మంచికలపూడి నుంచి అద్దేపల్లి జయరాజు, పెరవలి గాంధీ, యార్లగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 మంది టిడిపిలో చేరారు. మంగళగిరి నియోజకవర్గ దళిత నేతల్లో కొండూరి ముత్తయ్య కీలకనేతగా ఉన్నారు. ముత్తయ్య రాకతో దుగ్గిరాల మండలంలో తెలుగు దేశం పార్టీకి అదనపు బలం చేకూరింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ కు శవ రాజకీయలే తెలుసు. కోడికత్తి ఘటన తర్వాత సొంత బాబాయిని చంపి సానుభూతి పొందారు. ఇప్పుడు గులక రాయి డ్రామా ఆడుతున్నారు. ఈ సాకుతో ఎవరిని బలి ఇస్తారోనని అందరూ భయపడుతున్నారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో పెట్టినా ఒక్క హింసాత్మక ఘటన జరగలేదు. జగన్ మాదిరిగా మాకు నీచ రాజకీయాలు చేయడం మాకు చేత కాదని లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ విజయం ఖాయం : మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు నగరంలోని 22వ డివిజన్‌లో బుధవారం టీడీపీకి చెందిన 150 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి రజిని వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ కూటములు కట్టి జగనన్నను ఓడించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు. వారు ఎన్ని కుట్రలు పన్నినా కోట్లాది మంది ప్రజానీకం అండతో జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి పీఠం అధిష్టిస్తారని తెలిపారు. జగనన్న సిద్ధం సభలు, మేమంతా సిద్ధం సభలు, బస్సు యాత్రలకు జనం పోటెత్తుతున్నారని, ప్రజాభీష్టం స్పష్టంగా కనిపిస్తోందని వెల్లడించారు. నెలరోజులుగా కూటమి పార్టీల నాయకులు ఆయా పార్టీలను వీడి వైఎస్సార్ సీపీలో చేరడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో నిత్యం పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు. జగనన్న పాలనను మెచ్చి గుంటూరు నగరంలో వివిధ పార్టీలకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు పలువురు ఇటీవల వైఎస్సార్ సీపీలో చేరారని తెలుత 22వ డివిజన్‌లోని శ్రీనివాసరావుపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు గేదెల రమేష్, జానీ బాషా, తంగిరాల మార్కొండా రెడ్డి, సయ్యద్ జానీ, ఎర్రబాషా తదితరుల ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ ఆదాం, దారా ప్రసాద్, బలరాం, వాసుబాబు, ముస్తఫా, గాంధీ, బాజీ, జిలాని, జాని, ఆలీ, షఫీ, ఏసుదాసు, కాంతమ్మ, అన్నా మేరీ, విజయలక్ష్మి, దుర్గ, పద్మ, రాణి, ముంతాజ్, వరలక్ష్మి, మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

**వైసీపీలోకి 50 ఎస్టీ కుటుంబాలు**

28వ డివిజన్ సీతమ్మ కాలనీ నుంచి స్థానిక కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏకంగా 50 ఎస్టీ కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరాయి. కార్యక్రమంలో మంత్రితోపాటు ఎమ్మెల్యే మద్దాలి గిరి కూడా ఉన్నారు. మద్దాలి గిరి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. గత ఎన్నికలకు మించి గొప్ప విజయాన్ని ప్రజలు అందించబోతున్నారని తెలిపారు. రాములమ్మ, ఆవుల రూబెన్, సుబ్బారావు, నాగేశ్వరరావు, కోటయ్య, నరసయ్య, పెద కోటయ్య, తిరుపతయ్య, నల్లబోతుల వెంకటేశ్వర్లు, నల్లపోతుల ఏసుబాబు,నల్లబోతుల ఏడుకొండలు తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నవారిలో ఉన్నారు.

# అలరించిన భక్తి సినీ సంగీత విభావరి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక మారుతీనగర్ మారుతీదేవాలయ ప్రాగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్వరరాగ సుధ ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకుడు కె.వి. సాయిబాబా శర్మ తమ గాత్రధారణలో పలు భక్తిగీతాలను శ్రావంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ కళాకారులను ఘనంగా సత్కరించారు.

# 9వ వార్డు ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే గారి కుటుంబ సభ్యులు



వినుకొండ మేజర్ న్యూస్: పట్టణంలోని 9వ వార్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయురాలు మణికుమారి వార్డు లో పర్యటించారు. ప్రతి గడపకు వెళుతూ ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుంబ లో ఒకరిగా వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ప్రజల్లో ముందుకు సాగారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యే గా గెలవాలని, అందుకు మీ సహాయ సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తు కు వేసి బ్రహ్మనాయుడు గారికి సహకరించాలని కోరారు. అలాగే మన నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ గారికి కూడా ఫ్యాన్ గుర్తు పై తమ ఓటు ను వేసి గెలిపించాలని కోరారు.

# సీతారాముల స్వామి వారి కల్యాణ వార్షికోత్సవం



నూజెండ్ల మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డి కొత్తూరు గ్రామంలో సీతారాముల స్వామి వారి కల్యాణ వార్షికోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబుతో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి - గళ్ళా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో "దళిత గర్జన" కార్యక్రమానికి గళ్ళా మాధవి ఈ సందర్భముగా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా మాధవి మాట్లాడుతూ.... వైఎస్ఆర్సీపీ దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి రుజువు అయ్యింది. ?జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారు. మండపేట నుంచి తోట త్రిమూర్తులు అనే వ్యక్తికి ఆశ్రయం ఇచ్చింది. ప్రస్తుతం ఆయన్ను కోర్టు దోషిగా తేల్చింది. దళిత వ్యతిరేక నాయకులకు జగన్ పార్టీ బహిరంగంగా ఆశ్రయం కల్పిస్తుంది. 'నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. నాడు దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడు. జగన్ రెడ్డి నడుపుతున్న ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలకు రక్షణ లేకుండా పోయింది.జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్ ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగుగంటలపాటు చిత్రహింసలు పెట్టారు. దాహంవేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారు.ముఖ్యమంత్రి జగన్ కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధితుడ్ని అని వాపోయారు. జగన్ జమానాలో దళితులపై అణచివేత, దుశ్చర్యలకు ఇంతకు మించిన పరాకాష్ట మరొకటి ఉండదు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి. ఎన్ సీఆర్ బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 7 వ స్థానంలో ఉంది. 2021లో మొత్తం 208 మంది ఎస్సీ మహిళలు, చిన్నారులపై దాడులు జరగ్గా, 33 మంది దళితులు హత్యకు గురయ్యారు. అస్పృశ్యత పేరుతో నంద్యాల జిల్లా మునగాల గ్రామంలోని సుంకులమ్మ ఆలయంలోకి వెళ్లకుండా అవమానించి, అడ్డుకున్నారని మల్లెపోగు నరహరి అనే దళిత (మాదిగ) యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ జంబులయ్య, మరికొందరు నరహరిని కాలితో తన్ని ఆలయంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే తీవ్రపరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శివ ప్రసాద్, మద్దిరాల మ్యాని, దాసరి జ్యోతి ,రామణ ,దర్శనపు యాకోబు, మార్క్, సాల్మాను రాజు, లామ్ వర్ధన్ రావు, రాజీవ్ ఆనంద్, గాడిదపాటి కోటేశ్వరావు,తెలగతోటి సుధీర్, లామ్ నవమి, పెండ్యామ్ వెంకటేశ్వర్లు,పప్పుల దేవదాసు తదితరులు పాల్గొన్నారు. గుంటూరు 38వ డివిజన్ బృందావన్ గార్డెన్స్ లోని జీయస్ఆర్ ఇన్స్టిట్యూట్ వారి ఆహ్వానం మేరకు శ్రీరామ నవమి వేడుకలకు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గారితో కలిసి హాజరయ్యి,ప్రత్యేక పూజలు నిర్వహించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి శ్రీమతి గళ్ళ మాధవి గారు. అనంతరం నగరంలో జరిగిన పలు పందిళ్లను సందర్శించి, శ్రీరాముని శోభాయాత్రలో పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి 20 కుటుంబాలు చేరిక



నూజండ్ల మేజర్ న్యూస్: మండలంలోని కొత్త కొత్తపాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ కి చెందిన 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాబొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీ లో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని శాసనసభ్యుల వారు తెలిపారు. పూటకో పార్టీ తో రోజో జెండాను వేసుకొని ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ ని ప్రజలు నమ్మరని తెలిపారు. ఆ పార్టీ వారందరూ పెత్తందారులని పేదల పార్టీ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అని, పెత్తందారులపై యుద్ధం చేసేందుకు పేదలందరూ సిద్ధం గా ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నది ఒకే వర్గం, ఒకే వర్గానికి చెందిన వారని, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వైపు బడుగు బలహీన వర్గాల కు చెందిన పేదలందరనీ అన్నారు. ఈ పేదలకు అందిస్తున్న సంక్షేమంను ఆపేందుకే దొంగలందరూ ఏకమైతున్నారని ఇది ప్రజలు గమనించాలని తెలిపారు.

## పార్టీలో చేరే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో సుమారు 60 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన 20 బీసీ కుటుంబాలు దేశవరం క్యాంప్ తండా 15 ఎస్టీ కుటుంబాలు 5 ఎస్సీ కుటుంబాలు మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఐదు కుటుంబాల వారు మాచర్ల పట్టణం 27 28 వార్డులకు చెందిన పది ముస్లిం కుటుంబాల వారు బ్రహ్మారెడ్డి సమక్షం వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం లో చేరారు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## అనుముల ప్రసాద్ టిడిపిలో చేరిక



శావల్యాపురం మేజర్ న్యూస్: వైసిపి సీనియర్ నాయకులు అనుముల ప్రసాద్ టిడిపిలో చేరారు. శావల్యాపురం గ్రామంలో బుధవారం నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు ఆధ్వర్యంలో వినుకొండ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు అనుముల ప్రసాద్ పార్టీలో చేరగా జీవి ఆంజనేయులు పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే టిడిపి తోనే సాధ్యమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, జీవి ఆంజనేయులుపై ఎంతో నమ్మకంతో తాము పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ సీనియర్ నాయకులు అనుమల ప్రసాద్ పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అనుముల ప్రసాద్ కుటుంబానికి రాజకీయ చరిత్ర ఉందని, వినుకొండ పట్టణ ప్రజల్లో రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అటువంటి సీనియర్ నాయకులు టిడిపిలో చేరడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు .

## శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ జంగా,యరపతినేని నిఖిల్



పిడుగురాళ్ల , మేజర్ న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని జానపాడు రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి వానరసేన ఆధ్వర్యంలోశ్రీరామనవమి శోభాయాత్ర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, యరపతినేని నిఖిల్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మానికి ప్రతీక శ్రీరాముడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వేద సీడ్స్ : సనాతన ధర్మానికి ప్రతీక శ్రీరామ చంద్రుడని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ధర్మం, అహింస, ప్రజాసేవ లక్షణాలను మనమందరం పునికి పుచ్చుకొని అనుసరించాలని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ అన్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని శ్రీరామ ఉత్సవ సమితి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరాముని శోభాయాత్రలో ధర్మ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శోభాయాత్ర గత ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారని, నేడు సప్తమ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరగటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు చాలా కష్టపడుతూ అందరినీ ఒకే తాటిపైకి తీసుకొస్తూ, యాత్రను విజయవంతం చేయడంలో నూటికి నూరు శాతం విజయవంతం సాధిస్తున్నారని అభినందించారు. ఈ యాత్రలో పాల్గొనడం చాలా ఉత్సాహాన్ని ఇస్తుందని, మనమందరం రాముని సేవకులమని ఆయన గొప్పతనాన్ని నలుమూలలా చాటి చెప్పేందుకు ఈ శోభాయాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైన నిరంతరం అమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడు అని తెలిపారు . ఇచ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లిన రాముడు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శ మూర్తేనని, ఆయనకున్న పదహారు గుణాలే మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయని, ప్రతి ఒక్కరు ఆయన చూపిన బాటలో నడిచి విజయం సాధించాలని ధర్మ చరణ్ కోరారు.

## ఉప్పొంగిన అభిమానం... తరలివచ్చిన యువదళం

వినుకొండ మేజర్ న్యూస్: రేపటి భవిష్యత్... ఈ రోజు మనచేతుల్లోనే అంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి అభ్యర్థి జీవీ ఇచ్చిన పిలుపే ఒక ప్రభంజనమైంది. ఉప్పొంగిన అభిమానంతో తరలివచ్చిన యువదళంతో పట్టణ వీధులు పసుపువర్ణమై హోరెత్తాయి. అభివృద్ధికి ఓటేద్దాం.. అంజన్నను గెలిపించుకుందామంటూ వినుకొండ అభివృద్ధి కోసం ఒక్క అడుగు కార్యక్రమంలో భాగంగా జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి అపూర్వ స్పందన లభించింది.బుధవారం సాయంత్రం వినుకొండ విష్ణుకుండి నగర్ కాల్వ కట్ట నుంచి శివయ్య స్తూపం సెంటర్ మీదుగా చెక్‌పోస్టు వరకు ర్యాలీ కొనసాగింది. తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు, తెలుగు యువత, టీఎన్




ఎస్ఎఫ్, ఐటీడీపీ, తెలుగుమహిళలు, వీరమహిళలు, బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. హరీష్, సత్యకృష్ణ దంపతులు ముందుండి నడిపించారు. అవినీతి, అహంకార పాలనకు స్వస్తి పలుకుతూ.. అభివృద్ధి, సేవ, ఆప్యాయతలను కలిగిన అంజన్న నాయకత్వాన్ని బలపరచాలన్న నినాదాలంతో ఒక్కటిగా ముందుకు సాగారు వారంతా. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, గూడు లేని పేదలకు గృహాలు, విద్యా, వైద్య సదుపాయాలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలోనే వినుకొండను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా వెళుతున్న జీవీ ఆంజనేయులును అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు హరీష్. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, వాసిరెడ్డి లింగమూర్తి, సాహెబ్, నలబోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



వినుకొండ మేజర్ న్యూస్: పట్టణంలోని నరసారావుపేట రోడ్డు నందు గల భారత్ పెట్రోల్ బంకు నందు పని చేయుచున్న సిబ్బందికి , వాహనదారులకు ప్రజలకు గ్యాస్ ఫైర్స్ ,పెట్రోల్ బంకు నందు జరిగే ఫైర్స్ మరియు ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించి నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అని డెమో ద్వారా వివరించటం జరిగినది .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తూ గ్యాస్ ఫైర్ మరియు ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించినప్పుడు వాహనదారులు అగ్ని ప్రమాదాల సంభవిం చినప్పుడు ముఖ్యంగా భయం ఆందోళనకు గురికాకుండా తగు మెలకువలు పాటించి అగ్ని ప్రమాదాలున్నరికట్టవచ్చునని అలానే సామాన్య ప్రజల సైతం ఎలా ప్రమాదం నుంచి తప్పించుకోవాలో మెలకువలు పెట్రోల్ బంక్ సిబ్బందిచే ప్రాక్టికల్ గా నేర్పించారు కార్యక్రమం స్టేషన్ ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ డి ప్రకాష్ రావు డ్రైవర్ ఆపరేటర్ ఎస్వీ రమణారెడ్డి ఫైర్ మాన్ ఎం కోటేశ్వరరావు ఎం మల్లికార్జునరావు జి రామకృష్ణారావు , పెట్రోల్ బంక్ నిర్వాహకులు పెనుగొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## దుగ్గిరాల మండలంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని పరిష్కరించుకుని బుధవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . దుగ్గిరాల మండలంలోని ఆలయాల వద్ద ప్రత్యేక చలువపందిళ్ళను వేసి వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు ఆలయాల వద్ద ప్రత్యేకంగా శ్రీరాముని విగ్రహాలను ఏర్పాటు చేసి అర్చకులు వేదమంత్రాలు నడుమ శ్రీ సీతారామ కళ్యాణాన్ని జరిపారు. గ్రామాల్లోని మహిళలు భక్తులు విశేషంగా ఆలయాలు వద్దకు చేరుకుని కళ్యాణాన్ని తిలకించారు . భక్తులకు పులిహోర పానకాల పంపిణీ చేయగా కొన్ని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .దుగ్గిరాల గ్రామంలోని



చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద శ్రీరామ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు. ప్రజలు మహిళ.లు హాజరయ్యారు. అదే విధంగా డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి వేడుకలు జరుపగా స్వామి వారి కళ్యాణం అనంతరం 300 మందికి అన్న సంతర్పణ జరిపారు .మండలంలోని దుగ్గిరాల రామానగర్ ,రైలు పేట, వీర్లపాలెం ,పెదపాలెం పెద్ద కొండూరు తదితర గ్రామాలలో ఉన్న ఆలయాలు వద్ద శ్రీరామనవమి వేడుకలను గ్రామస్తులు అత్యంత వైభవంగా మేళ తాళాలు నడుము స్వామివారి కల్యాణంను. నిర్వహించారు. భక్తుశ్రద్ధలతో కళ్యాణం జరిపి స్వామివారికి తలంబ్రాలు పోశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు